తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
25 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :


# మధిరలో ఏసీబీ వలలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్

## చాకచక్యంగా వెంటాడి రోడ్డు పై పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ



**మధిర, నవంబర్ 24 (జనంసాక్షి):** మధిర ఓ భవన కార్మికుడు చనిపోతే అతని పేరు మీద వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు లక్ష 30 వేల రూపాయల బిల్లు పాస్ చేసేందుకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్ రూ 15 వేల లంచం డిమాండ్ చేశాడు. మృతుడి భార్య నుండి ఈరోజు 15 వేల లంచం ఖమ్మం రోడ్ లో మధిర చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె చందర్ తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పి వై.రమేష్ రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు.

# మహిళలను కోటీశ్వరులని చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే తెల్లం



**చర్ల జనంసాక్షి :** మహిళలను కోటీశ్వరులని చేయడమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు సోమవారం రైతు వేదిక లో మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు మా పార్టీ పరంగా అర్హులందరికీ పారదర్శకంగా పంపిణీ జరుగుతుందని ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు పాత వడ్డీ బకాయిలను ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తుంది అని అన్నారు మహిళా సంక్షేమం పరమావధిగా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తుందని అన్నారు తీసుకున్న రుణాలను సమయానికి అనుగుణంగా చెల్లింపులు చేయడం ద్వారా మహిళలు ఎంతో లబ్ధి పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ సొసైటీ చైర్మన్ పరుచూరి రవికుమార్ రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుప శ్రీను తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో ఈదయ ఏపీవో లక్ష్మీ దుర్గ తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

## అభివృద్ధి పనులను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే

**కారేపల్లి, నవంబర్24(జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయనుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం సింగరేణి మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వెంకిట్యాతండాలో మంగళం కంపెనీ ఎండి రాజేందర్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు రూ. 3లక్షల వ్యయంతో విద్యార్థులకు ఏఐ విద్యా బోధన అవసరమైన సదుపాయాలను కల్పించారు. దానిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా దాత ఎండి రాజేందర్ ను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. అనంతరం వెంకిట్యాతండా లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సుమారు 2.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 44 సీసీ రోడ్డులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైరా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో రవీంద్ర ప్రసాద్, సింగరేణి సీఐ సాగర్, ఎస్ఐ గోపి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, బానోత్ రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, బానోతు దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య మేదరి టోనీ,గుగులోత్ భీముడు, బానోత్ హీరాలాల్, దేగల ఉపేందర్, ఎండీ.యాకూబ్ అలీ, గోపాల్ నాయక్, హేమలత బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడిఉన్నాం

## కోదాడలో రూ. 5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కోదాడ,( జనంసాక్షి):** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం ఆమె పట్టణంలోని సాలార్జంగ్ పేట ఈద్గా అభివృద్ధి, లక్ష్మీపురంలో షాదీ ఖానా నిర్మాణం కొరకు 5 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తోందని, ఇప్పటికే పట్టణంలో సుమారు పది కోట్ల రూపాయల విలువైన భూమిని కేటాయించి, మిగతా 5లో

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో తీరనున్న ట్రాఫిక్ సమస్య

## ఔటర్ రింగ్ రోడ్డు పనులను పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వార్తా లోపలి పేజీలో

# ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే నాణ్యమైన విద్య

## గండూరి ప్రీతమ్ జోనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం : మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రీతం జోనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఏకరూప దుస్తులను, ఎగ్జామ్ ప్యాడ్ ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని పేద విద్యార్థులకు యూనిఫామ్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రీతం జోనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండూరి ప్రకాష్ అందజేయడం పట్ల అభినందించారు. ప్రభుత్వ కాలేజీల విద్యార్థులే మానసికంగా ధైర్యంగా ఉంటారని అన్నారు.తాను కూడా ఇదే కాలేజీలో చదువుకున్నానని గుర్తు చేశారు.ఒత్తిడితో విద్య రాదని, ప్రశాంతమైన వాతావరణంలోనే విద్య వస్తుందని తెలిపారు.జూనియర్ కాలేజీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ యాదయ్య మాట్లాడుతూ తాము కోరిన వెంటనే తమ కళాశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గండూరి ప్రీతమ్ జోనా ఫౌండేషన్ ద్వారా గండూరి ప్రకాష్ తన స్వంత ఖర్చుతో యూనిఫామ్స్ ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిగతా 7లో

# రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**చౌటుప్పల్ నవంబర్ 24(జనం సాక్షి)** రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు. మండల పరిధి లోని తాళ్లసింగారం, మందొల్లగూడెం,ఎస్ లింగోటం, నేలపట్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించారు. కేంద్రాల ఇన్చార్జిలను అడిగి కొనుగోలు వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట విషయంలో అధికారులు సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. నాణ్యమైన ఏ గ్రేడ్ ధాన్యాన్ని ఏ గ్రేడ్ కిందనే తూకం వేయాలని బి గ్రేడ్ ఉంటే బి గ్రేడ్ గానే పరిగణించాలని స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకొని తాలు లేకుండా శుభ్రం చేసుకుని కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై.రమేష్ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**చౌటుప్పల్ నవంబర్ 24(జనంసాక్షి)**



కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను క్రోడీకరించి రూపొందించిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పోరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తోందని ఆరోపించారు. ఈ చర్య ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కార్పోరేట్లపై ఉన్న పక్షపాతం మరోసారి స్పష్టమైందని, ఇది పూర్తిగా కార్మిక హక్కుల రక్షణకు తూట్లు పొడిచే చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాల ఫలితాన్ని కాలరాస్తున్నారు.. ఎన్నో త్యాగాలు, మరెన్నో ఉద్యమాల ఫలితంగా కార్మిక లోకం సాధించుకున్న '8 గంటల పని దినాన్ని, కేంద్రం 12 గంటలకు పొడిగించడం హస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఇది కార్మికులపై అదనపు పనిభారాన్ని మోపి, పెట్టుబడిదారులకు ఊడిగం చేసేలా ఉందని విమర్శించారు. యూనియన్ల ఏర్పాటు, నిబంధనల విషయంలో 100 మంది కార్మికుల పరిమితిని 300కు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అప్రజాస్వామిక విధానాలు.. పార్లమెంటులో ఎలాంటి చర్చ జరపకుండా, రాష్ట్ర ప్రభుత్వాలతో గానీ, కార్మిక సంఘాలతో గానీ ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండానే కేంద్రం ఈ చట్టాలను ఏకపక్షంగా రుద్దాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. కార్మికుల స్వేచ్ఛను, భద్రతను, బతుకులను హరిస్తున్న ఈ నాలుగు లేబర్ కోడ్‌లను దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

## ఈఆర్ఎస్ చెక్ లను పంపిణీ చేసిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి లబ్ధిదారులకు ఈఆర్ఎస్ చెక్కులను పంపిణీ చేశారు.దివ్యాంగుల స్వయం ఉపాధి కొరకు అర్హులైన లబ్ధిదారులకు మండలానికి ఒకటి చొప్పున మంజూరైన చెక్కులను సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల లబ్ధిదారులకు సంబంధిత చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ కండిబండ నరసింహారావు, సీడీపీఓ సుబ్బలక్ష్మి, అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి

### ప్రభుత్వ ఉపాధ్యాయులను కాపాడాలి : యుటిఎఫ్

**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 24 (జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాలలో ప్రతి సంవత్సరం విద్యార్థులు శాతం తగ్గిపోతుంది అని చాల ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూతబడతున్నాయి అని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్య ఏవిధంగా వుంది అని పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2010 సంవత్సరం కంటే ముందు ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన వారందరినీ మళ్ళీ టెట్ రాయాలి అనడం దురదృష్టకరం అని ఎంతో మంది పేద విద్యార్థులను ఎవరస్ట్ శిఖారలు ఎక్కించిన ఘనత అప్పటి ఉపాధ్యాయులుదే అని అంతేకాకుండా ఎంతో మంది డాక్టర్లను,శాస్త్రవేత్తలను సాంకేతిక పరిజ్ఞానం లేనప్పుడే నాణ్యమైన విద్యను అందించి గొప్ప గొప్ప వారిని దేశానికి అందించారు.కానీ ఎన్నో సంవత్సరాలు అనుభవం వున్న వారిని ఇప్పుడు టెట్ రాయాలి అని అనడం సరైన పద్ధతి కాదని వెంటనే




2010 సంవత్సరం కంటే ముందు ఉపాధ్యాయ అర్హత సాధించిన వారికి టెట్ మినహాయింపు ఇవ్వాల్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు కు ఎన్నో సమస్యలు వున్నాయి అని ఎంతో మంది పదవి విరమణ చేసి వారికి రావాల్సిన బెనిఫిట్స్ ఇంత వరకు రాలేదు అని అన్నారు.జీవో 317 వల్ల నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని అన్నారు.ప్రవేటు పాఠశాలల్లో కనిష అర్హత లేని వారితో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ లక్షలు రూపాయలు వసూళ్ల చేస్తున్నారు అని అలాంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం, అర్హతతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయులను కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.గంగాధర్ రావు,మండల కార్యదర్శి బి.వీరు మండల ఉపాధ్యక్షులు రమాదేవి సభ్యులు విజయకుమారి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ధర్వేశిపురం ఆలయం వద్ద టెండర్ కం వేలం పాటలు

**కనగల్, నవంబర్ 24 (జనంసాక్షి)**
మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద 2026 సంవత్సరం గాను( 1-1-26 నుండి 31-12-26 వరకు) దేవాలయ అధికారులు సూచించిన వస్తువులను అమ్ముకొనేహక్కు కై నేడు ఆలయ ఆవరణలో టెండర్ కం వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డిలు ప్రకటనలు తెలిపారు. టెండర్ కం వేలం పాటల వివరాలను వెల్లడిస్తూ లడ్డు, పులిహోర, కు 2 లక్షలు, గాజుల పాటకు 1 లక్ష, బొమ్మలు, కిరాణం, సామాగ్రి కి 50 వేలు ఆలయ ఫంక్షన్ హాల్ అద్దెకు 50 వేలు, ఆలయ సమీపంలో ఫోటోలు తీయుట 20 వేలు ఏదేని జాతీయ బ్యాంకులో కార్యనిర్వాహదికారి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ధర్వేశిపురం పేరున తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో చెల్లుబాటు అయ్యే విధగా డీడీలను తీసి ఆలయ అధికారుల సమక్షంలో టెండర్ బాక్సు లో వేసి పాటలను పాల్గొనవలసిందిగా సూచించారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవం

### తల్లి బిడ్డ క్షేమం అని తెలిపిన డాక్టర్ రామకృష్ణ

**కనగల్, నవంబర్ 24 (జనం సాక్షి)**
కనగల్ ప్రాథమిక వైద్య ఆసుపత్రిలో కనగల్ గ్రామానికి చెందిన రాయల జ్యోతి నవ మాసాలు నిండి పురిటి నొప్పులు రావడంతో గ్రామ ఏఎన్ఎం, ఆశ వర్కర్ల సహాయంతో ఆస్పత్రిలో చేరింది. డాక్టర్ రామకృష్ణ ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా జ్యోతి కిసాధారణ ప్రసవం జరిగి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం పుట్టిన చిన్నారి 4 కిలోల బరువు ఉండడంతో వైద్య సిబ్బంది, జ్యోతి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కోదాడ( జనంసాక్షి):**
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గ వ్యాప్తంగా 301 మంది లబ్ధిదారులకు రూ 93లక్షల 86వేల 500 విలువ సిఎంఆర్ఎఫ్ చెక్కులను అంద జేశారు. స్థానిక కోదాడ ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు.





## ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయే బాధ్యత యువతదే

### నందమూరి రామకృష్ణను సన్మానించిన లక్కినేని రమేష్ దంపతులు

**కల్లూరు నవంబర్ 24(జనంసాక్షి)**
భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఈనాటి యువతరం ముందుకు తీసుకుపోవాలని తెలంగాణ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి టీడీ జనార్ధన్, నందమూరి రామకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కినేని రమేష్ యూనివర్సిటీలో చదివే సమయం లో టీజీ జనార్ధన్ స్నేహితుడు కావడంతో టీడీ జనార్ధన్ నందమూరి రామకృష్ణ లక్కినేని రమేష్ గృహానికి సోమవారం సాయంత్రం వచ్చి స్నేహితుడి ఆతిథ్యమును తీసుకున్నరు, ఈ సందర్భంగా లక్కినేని రమేష్ దంపతులు నందమూరి రామకృష్ణ, టీడీజనార్ధన్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ తెలుగుజాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహా వ్యక్తి అన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టిన సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచాయని వాటిని కొనసాగిస్తూ వారి ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడమే ఈనాటి యువత కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్రూ శ్రీనివాసరావు, జాస్తి శ్రీనివాసరావు, కాకర్ల రంగారావు, తాళ్లూరు రమేష్, తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ రైతు సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మిషన్ పరివర్తన జిల్లా బాధ్యులు రవికుమార్

**టేకులపల్లి,నవంబర్ 24(జనంసాక్షి):**
డ్రగ్స్ రైతు సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మిషన్ పరివర్తన జిల్లా బాధ్యులు రవికుమార్ అన్నారు. జూనియర్ కళాశాల టేకులపల్లి నందు సోమవారం తెలంగాణ రాష్ట్రం చేపట్టిన" మిషన్ పరివర్తన" తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని దృక్పథంతో తీసుకున్న కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగేని అనర్థాలను వివరిస్తూ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి మిషన్ పరివర్తన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యులు వి రవికుమార్ పాల్గొని ప్రసంగించారు.దేశ భవిష్యత్తు దిశా నిర్దేశం చేసే శక్తి నేడు యువతకు ఉందని అటువంటి ఎంతోమంది యువకులు నేడు సమాజంలో గంజాయి మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని,దీనివల్ల రాబోయే భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకొరకు నేడు ప్రతి ఒక్కరు కూడా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత ఉంచి శ్రద్ధగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సమాజంలోని చెడు రుగ్మతలకు దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. సులోచన రాణి, స్టూడెంట్ కౌన్సిలర్ ఎండి. ముంతాజ్ అలీ, అధ్యాపకులు బాబురావు, బసవమ్మ,శంకర్రావు, శ్రీనివాసరావు, వేణుగోపాల్, యాకూబ్, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

### గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ డిమాండ్

**టేకులపల్లి, నవంబర్ 24 (జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా మారుస్తూ శనివారం దేశవ్యాప్తంగా అమలులోకి తెస్తున్నట్టు ప్రకటన విడుదల చేయడం పట్ల ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్రకటనను పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాలు మారుస్తూ కార్మికులకు అందాల్సిన అలవెన్సులు, ప్లేడే లు తదితర సౌకర్యాలను కాలరాస్తు పెట్టుబడిదారులకు అనుకూలంగా 12 గంటలకు పైగా పని చెయ్యాలని కార్మికుల మీద లేబర్ కోడ్ ల రూపంలో పని గంటల ఒత్తిడి తీసుకొస్తున్న బీజేపీ ప్రభుత్వ తీరు పట్ల పిట్ కార్యదర్శి మధు కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యూనియన్ అగ్ర నాయకత్వ ఆదేశానుసారం కొయగూడెం ఓసిలో కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ ఇల్లందు ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల క్రితం అనేక పోరాటాలు చేసి సాధించిన హక్కులను కాలరాసేలా బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు అమలు లోకి తెస్తున్నదని దీని వల్ల కార్మికులు అనేక హక్కులు కోల్పోనున్నారని తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మార్చి తెస్తున్నందు వల్ల దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోనున్నారని తెలిపారు. సమ్మెహక్కు కోల్పోవడం, గ్రాట్యుటీ చట్టం, బోనస్ చట్టం, అలవెన్సులు వంటి అనేక హక్కులు కోల్పోతారని కాబట్టి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి పాత చట్టాలనే కొనసాగించాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని జేఏసీ గా ఐక్య వేదిక ఏర్పాటు చేసుకుని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కెఒసి మేనేజర్ పేరాల శ్రీనివాస్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సహాయ కార్యదర్శి షెక్ సర్వర్, అజ్మీరా కిషోర్, సామల శ్రీనివాస్,కరుణ శంకర్,దల్సింగ్, కనకరాజు, శ్యామ్ సుందర్, హతిరామ్,హీరాలాల్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పోరాటాలతోనే హక్కులు

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు



**ఖమ్మం రూరల్, నవంబర్ 24:(జనంసాక్షి)**
సిపిఐ పార్టీ చేసిన పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలిగామని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో సామ్రాజ్యవాదానికి స్వాతంత్రం అనంతరం తెలంగాణ రాచరికానికి ప్రజల కోసం పోరాడిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో గల దండి భాస్కర్ సర్కిల్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. తొలుత కూసుమంచి నుంచి ఖమ్మం రూరల్ లోకి ప్రవేశించిన జాతకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీగా కొనసాగింది. మద్దులపల్లి, వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటుచేసిన అరుణ పతాకాలను సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే ఈ సభ భవిష్యత్తు కమ్యూనిస్టు ఉద్యమానికి స్ఫూర్తిగా నిలవన ఉందన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలు పెరుగుతున్న మతోన్మాదం ఆర్థిక అంతరాలు రాజ్య హింస వీటన్నిటికీ వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రజల మధ్య విభజన రేఖ తీసుకువచ్చి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు ఇటువంటి దశలో కమ్యూనిస్టుల అవసరం మరింత పెరిగిందని అది ఇప్పటికే శ్రీలంక లాంటి దేశాల్లో నిరూపితమైందన్నారు. ఈ వందేళ్ల చరిత్ర నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు కార్మోన్ ముకులను చేసేందుకు దోహదపడుతుందన్నారు. ప్రచార జాత రాకతో దండి భాస్కర్ సర్కిల్ ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. సిపిఐ శ్రేణులు ఉత్సాహం ఉరకలేసింది. దారి పొడుగునా ఏర్పాటుచేసిన ఎర్రజెండాలతో ఎర్ర రంగు పొలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకురాలు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వలీవుల్లా ఖాద్రి , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, సిద్ధినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

**కల్లూరు నవంబర్ ,24 (జనం సాక్షి)**
ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు తలారి రాములు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జంగం నరసింహారావుతెలిపారు. ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ సత్తుపల్లి సబ్ డివిజన్ ఐదు మండలాల ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం మేకల తిరుపతిరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనుబోతులు బాలకృష్ణ సహాయ కార్యదర్శి గుడ్ల నరసింహారావు, ఉబ్బన రఘు, కంచపోగు ఉపేంద్ర వైరా సబ్ డివిజన్ అధ్యక్షులు పర్సా రవి కల్లూరు మిషన్ భగీరథ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు శెట్టి దేవదాసు కార్యదర్శి ఉబ్బన ప్రభాకర్ వి ఎం బంజర మండల కార్యదర్శి మానోజు లక్ష్మణ్ సహాయ కార్యదర్శి కోటా శ్యాంప్రసాద్ వాడపల్లి రమేష్, మనోజ్ రాముడు మాతంగి వేణు, రామకృష్ణ, ముత్తమాల రవికుమార్, వైరా సబ్ డివిజన్ కార్యవర్గ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల స్పష్టం






**కల్లూరు నవంబర్ 24 (జనంసాక్షి)**
1982 మార్చిలో తెలుగుదేశం పార్టీని స్థాపించి సెప్టెంబర్ లో తనను పిలిచి రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్ టి రామారావు అని ఆయన ఆశీర్వాద బలంతోనే నేటి వరకు రాజకీయాల్లో తిరుగులేని వ్యక్తిగా కొనసాగుతున్నానని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం కల్లూరు మండల పరిధిలోని దారుగా బంజర గ్రామంలో టిడిపి, ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ ఎన్టీఆర్ విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ. లతో కలిసి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు జాస్తి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయిదయానంద్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, టీజీ ఐ డి సి చైర్మన్ మువ్వ విజయబాబు, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ , తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, చెరుకూరి రాజేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. సినీ చలనచిత్ర రంగంలో జానపద పౌరాణిక సాంఘిక చిత్రాలలో నటించి మహోన్న తమైన కీర్తి ప్రతిష్టలు సంపాదించిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. చలనచిత్ర రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందుతూప్రజా సంక్షేమమే ధ్యేయంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం 60 సంవత్సరాల వయసులో తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారం చేపట్టి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కార్మిక, కర్షక బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించారు అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అనాడు ఎన్టీఆర్ పునాదివేసి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు నేడు దేశవ్యాప్తంగా అమలు జరుగుతున్నాయి అన్నారు. ఎన్టీఆర్ శిష్యుడు అంటే నేటికీ తుమ్మల అనే ప్రజలు అంటారన్నారు. తాను ఎక్కడ ఉన్న ఎన్టీఆర్ సూత్రాన్ని తన మరణం వరకు కొనసాగిసానని తెలిపారు. 45 సంవత్సరాలుగా ప్రజల ఆశీర్వాదంతో రాజకీయాల్లో నిబద్ధతతో కొనసాగుతున్నాన ని సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని తెలంగాణలో ఖమ్మం జిల్లాను నెంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ తాను ఎన్టీఆర్ అభిమానిని,కిలో రెండు రూపాయల కు ఆహార భద్రతా పథకం ప్రవేశ పెట్టడంతో పాటు ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి , ఎమ్మెల్యేగా తన గెలుపు కోసం టిడిపి శ్రేణులు విశేషమైన కృషి చేశారని తెలిపారు. స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహావిష్కరణలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతం అని నందమూరి రామకృష్ణ పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ,నాయకులు ఏనుగు సత్యంబాబు, బూదాటినారపరెడ్డి, లక్కినేని రమేష్, చావా వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా నాయకులు జాస్తి శ్రీనివాసరావు,కల్లూరు మండల టిడిపి అధ్యక్షులు పోట్రు శ్రీనివాసరావు, నాయకులు కేతినేని హరీష్, దూప కుంట్ల మురళీకృష్ణ,కట్టాగోపాలరావు, బొల్లం మీసాల కృష్ణ, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి అభిమానులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కల్లూరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ నివాస గృహంలో తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలు అభిమానులు టిడిపి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ కార్ల ర్యాలీతో బయలుదేరి దారుగా బంజర గ్రామం చేరుకొని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## ఏ కష్టం వచ్చినా మీ ఇంటి బిడ్డగా ముందుంటా

### అనసూర్యమ్మ కి నివాళి అర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**పినపాక,నవంబర్ 24 (జనంసాక్షి):** పినపాక మండలం దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెం నివాసి అయిన యగమాటి అనసూర్యమ్మ(86) ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు.ఈ క్రమంలో సోమవారం ఉదయం 6 గంటలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెంలో మృతురాలు ఇంటికి వెళ్లి వారి కుమారులైన యగమాటి నారాయణరెడ్డి, యగమాటి వెంకట్ రెడ్డి,యగమాటి సోమిరెడ్డి లను పరామర్శించారు. ఏ కష్టం వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని, అన్నివేళల అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం రెడ్డిగూడెం గ్రామస్తులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముచ్చటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.రెడ్డిగూడెం గ్రామానికి మొట్టమొదటిగా మంచినీటి సౌకర్యం కోసం బావిని మంజూరు చేసింది మీరేనని ఇప్పటివరకు కూడా రెడ్డిగూడెం గ్రామానికి మంచినీరు సమృద్ధిగా లభిస్తుందని గ్రామస్తులు గతాన్ని గుర్తుచేసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశల రామనాథం, కొర్స బాలకృష్ణ, పేరం వెంకటేశ్వర్లు, దాట్ల రాజేష్ రాజు, సురేష్ రాజు, దుగినేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు యగమాటి సాగర్ రెడ్డి, సుంకరి రమణయ్య, కేశర్జున్ రావు, చంద్రమౌళి,పూజారి నవీన్, బరపాటి శివాజీ, బిళ్ళం సాంబశివరావు, కేత ప్రసాద్, సున్నం హనుమంత రావు, రెడ్డిగూడెం గ్రామస్తులైన నేవూరి యాదిరెడ్డి,అండెం బుచ్చిరెడ్డి,యగమాటి రాజేంద్ర ప్రభాకర్ రెడ్డి, జమ్ముల రవీందర్ రెడ్డి,అండెం విజయకుమార్ రెడ్డి,జమ్ముల రంగారెడ్డి, జమ్ముల సత్తిరెడ్డి, అండెం కృష్ణరెడ్డి,నేవూరి కర్ణాకర్ రెడ్డి, రామారావు, అండెం నర్సిరెడ్డి, లింగాల వెంకట్ రెడ్డి, వడ్లకొండ సోమిరెడ్డి, నాగిరెడ్డి, బోరెడ్డి ప్రతాపరెడ్డి, రామూర్తి, సాలయ్య,సోమనర్సయ్య, తదితరులు ఉన్నారు.

## అక్రమంగా గ్రావెల్ మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

- అక్రమ గ్రావెల్, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు
- తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు



**భద్రాచలం నవంబర్ 24 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్రమంగా గ్రావెల్ మట్టి, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు భారీగా పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భద్రాచలం పట్టణ శివారులో అక్రమంగా గోదావరి గర్భం నుంచి ఇసుకను తోడుతున్నారనే సమాచారంతో ఇటీవల ట్రెంచ్ కొట్టడం జరిగిందని, అదేవిధంగా అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో ట్రాక్టర్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. కావున అక్రమంగా మట్టిని, ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## కుల,మతరహితమే ఈ దేశానికి సౌభాగ్యం

- మాజీ ఆర్మీ జవాన్ షేక్ మదార్
- అయ్యప్ప స్వాములకు ఇంట్లో అన్నదానం ఏర్పాటు

**ఖమ్మం రూరల్, నవంబర్ 24 (జనంసాక్షి):** కుల,మతరహితమే ఈ దేశానికి సౌభాగ్యమని మాజీ ఆర్మీ జవాన్ షేక్ మదార్ అన్నారు.స్నేహానికి పేద,ధనిక,కులం,మతం అనేది అడ్డేకాదని మనుషు లందరూ సమానమంటూ నిరూపించాడు.మండలంలోని కాచిరాజు గూడెం గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్ షేక్ మదార్ తన చిన్ననాటి స్నేహితుడు శ్రీనివాస్ అయ్యప్ప మాల ధరించడంతో, స్నేహితునితో పాటుగా అయ్యప్ప మాల ధరించిన మరికొంతమంది స్వాములకు కుల,మతాలకు అతీతంగా తన ఇంట్లో అన్నదానం పెట్టించి స్నేహానికి కులం,మతం అడ్డురాదని తెలియజేశాడు.ఈ సందర్భంగా మదార్‌ను గ్రామస్తులు,అయ్యప్ప మాల ధరించిన స్వాములు అభినందించారు.

## వ్యక్తి అదృశ్యం



**చౌటుప్పల్ నవంబర్ 24 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా తిరుమలగిరి గ్రామానికి చెందిన పోలోజు కృష్ణ చారి (40), బతుకుదెరువు నిమిత్తం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయ కాలనీలో నివాసం ఉంటూ కార్పెంటర్ పని చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 21న శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో ఎప్పటిలాగే పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరాడు. అయితే, మరుసటి రోజు 22వ తేదీ ఉదయం 11 గంటలకు తన భార్య అరుణకు వాట్సాప్‌లో వాయిస్ మెసేజ్ పంపాడు. అందులో తాను డబ్బుల నిమిత్తం వెళ్తున్నానని, సాయంత్రం వరకు ఇంటికి తిరిగి వస్తానని తెలిపాడు. కానీ, సాయంత్రం దాటినా కృష్ణ చారి ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ ఆచూకీ లభించక పోవడంతో, సోమవారం అతని భార్య అరుణ పోలీసులను ఆశ్రయించారు. అరుణ ఫిర్యాదు మేరకు ఎస్సై అజయ్ భార్గవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నిజాయితీగా సేవలందిస్తున్న సిపిఎం ని ఆదరించండి

## ❑ మదుపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి




**మధిర, నవంబర్ 24 (జనంసాక్షి):** సిపిఎం పార్టీని రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు విజ్ఞప్తి చేశారు. ఈరోజు స్థానిక బోడేపూడి భవన్ నందు సిపిఎం పార్టీ మధిర రూరల్ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. మండలంలో పలు గ్రామపంచాయతీ లలో నిస్వార్థంగా ప్రజా పక్షాన పోరాడిన సిపిఎం పార్టీని ఆదరించాలని సర్పంచులుగా ఉపసర్పంచు లుగా వార్డు మెంబర్లగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే సిపిఎం శ్రేణులు గ్రామాలలో సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేశారు అని రానున్న కాలంలో నిస్వార్థంగా నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలంటే సిపిఎం ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇస్తామని చెప్పి ఇందిరమ్మ కమిటీల పేరుతో ఇండ్లను పక్కదారి పట్టించారని అర్హులైన పేదలకు మొండి చేయి చూపించారని అన్నారు. రైతు రుణమాఫీ పేరుతో రైతులందరికీ రుణమాఫీ చేయకుండా రైతాంగాని మోసం చేశారని అన్నారు. పెన్షన్లు మహిళలకు భరోసా ఇలా అడుగడుగునా సాధారణ ప్రజలకు మొండి చేయి చూపించటం జరిగిందని అన్నారు. కమ్యూనిస్టులు మాత్రమే నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. మధిర మండలంలో కాంగ్రెస్ బిజెపి ఏతర శక్తులతో కలిసి స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలని మెరుగైన ఫలితాలు సాధించాలని సిపిఎం మండల కమిటీ నిర్ణయించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య ఓట్ల శంకర్రావు మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర రావు తేలపోలు రాధాకృష్ణ నాయుడు శ్రీరాములు షేక్ వద్దందు సాహెబ్ బాజినేని వెంకట నరసయ్య ఎస్ కే సైదులు తొర్లికొండ రామకిషోర్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ఏడు ఏళ్లు జైలు శిక్ష..

**బూర్గంపహాడ్ నవంబర్ 24 (జనంసాక్షి) :** భద్రాద్రి కత్తగూడెం జిల్లా పోక్సో కేసులో వ్యక్తికి 7 ఏడు ఏళ్లు జైలు శిక్ష మరియు 3 వేల రూపాయలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫోక్సో స్పెషల్ జడ్జ్) ఎస్. సరిత సోమవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఎలా ఉన్నాయి: బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన మైనర్ అమ్మాయినీ అదే గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు 2020 డిసెంబరు 9వ తేదీన అగాయిత్యం చేయగా అట్టి విషయం పైన బూర్గంపహాడ్ పోలీస్ వారికి 2020 డిసెంబర్12 న ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి . బాలకృష్ణ కేసు నమోదు చేసి, అప్పటి సబ్ డివిజన్ పోలీస్ అధికారి కే. ఆర్. కే. ప్రసాద్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కల్తీ వెంకటేశ్వర్లు పై నేరం రుజువు కాగా, నేరస్తుకి 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ. 3000 జరిమానా,విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య, లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. మహమ్మద్ అక్రమ్ లను జిల్లా ఎస్ పి అభినందించారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మధిర మినీ స్టేడియం కబడ్డీ క్రీడాకారులు



**మధిర, నవంబర్ 24 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం జిల్లా కబడి అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్ బాలుర జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికల్లో మధిర మినీ స్టేడియం నుండి క్రీడాకారులు %ూ% సిద్ధు, %ూ%. లక్ష్మిగణేష్, %ూ% .అభిషేక్, %ఎ% వెంకటకృష్ణ, %ద్% .శివ, %ూ%.మనోహార్ , ఉత్తమ ప్రతిభ కనబరిచి ఖమ్మం జిల్లా జూనియర్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ ఎంపికల్లో జిల్లా మొత్తం 150 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. మధిర నుండి ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 5, 6, 7 తారీకులలో మహబూబ్ నగర్ జిల్లాలో జరుగు జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో ఖమ్మం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా డి.వై.ఎస్.ఓ, టీ. సునీల్ రెడ్డి మధిర మినీ స్టేడియం వినియోగించుకొని జాతీయ స్థాయిలో సత్తా చాటాలని అభిప్రాయం వ్యక్తం చేసి, క్రీడాకారులను అభినందించారు. మధిర మినీ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ అండ్ ఇంచార్జ్ వై. చిన్ని క్రీడాకారులకు కబడ్డీ కోచ్ కే. ప్రవీణ్ కుమార్కు అభినందనలు తెలుపుతూ రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రదర్శనతో జాతీయ స్థాయిలో ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు.

## కేజీ 400 గ్రాముల గంజాయి పట్టివేత నిందితుని రిమాండ్

**పెన్ పహాడ్ నవంబర్ 24 (జనంసాక్షి) :** అనుమానాస్పదంగా సంచరిస్తున్న యువకుడి వద్ద కేజీ 400 గ్రాముల గంజాయిని పట్టుకుని నిందితున్ని రిమాండ్కు పంపినట్లు ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మాచారం గ్రామం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు మండలంలోని చిన్నగారెకుంట తండా గ్రామానికి చెందిన యువకుడు కోదాడలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ధారవత్ నాగరాజు గత వారం రోజుల క్రితం విశాఖపట్నం దగ్గర సీలేరులో కేజీ 400 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి తన ఇంటి వద్ద దాచుకొని తిరిగి సంచిలో పెట్టుకొని తాను చదువుతున్న కోదాడకు వెళుతూ పోలీసులను చూసి అనుమానాస్పదంగా సంచరిస్తున్న అతనిని పట్టుకొని తనిఖీ చేయడంతో అతని దగ్గర ఉన్న గంజాయి పట్టుబడింది దీంతో గంజాయిని సీజ్ చేసి నిందితున్ని కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల వైపు వెళ్లకూడదని అలా వెళ్లే చట్టరీత్యా నేరమని పట్టుబడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని, వారి భవిష్యత్తు అంధకారమౌతుందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు...

## దివిస్ సూపర్ వైజర్ అదృశ్యం



**చౌటుప్పల్ నవంబర్ 24(జనం సాక్షి)** మండల పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివిస్ కంపెనీలో సూపర్ వైజర్ గా పనిచేస్తున్న ఓ యువకుడు అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ లోని సాలూరుకు చెందిన బుద్దెపు శ్రీనివాస్ గుప్తా (29) ఉపాధి నిమిత్తం ఆరేళ్ల క్రితం అంకిరెడ్డిగూడెంలోని ఓ హాస్టల్ లో ఉంటూ స్థానిక దివిస్ కంపెనీలో సూపర్ వైజర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.ఈ క్రమంలో గత నెల అక్టోబర్ 9 న ఏడుకొండలు తన తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడాడు. ఆ మరుసటి రోజు నుంచి అతడి ఫోన్ కలవకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, నేరుగా కంపెనీ దగ్గరికి వచ్చి ఆరా తీశారు. అయితే, అక్టోబర్ 5 న ఏడుకొండలు ఎవరికీ చెప్పకుండా పనిలో నుంచి వెళ్లిపోయాడని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.అప్పటి నుంచి చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో సోమవారం ఏడుకొండలు తల్లి రమణమ్మ పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ వెల్లడించారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడిఉన్నాం

ముస్లింలందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయని, వారి సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పడం కాకుండా, చేతల్లో అభివృద్ధి చూపిస్తుందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ముస్లిం మైనార్టీ నాయకులు గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, షేక్ జబ్బర్, స్థానిక మాజీ కౌన్సిలర్ మదర్, మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ అహ్మద్ మౌలానా, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కేఎల్ఎన్ ప్రసాద్, మునావర్, ఫయాజ్, షఫీ, షాబుద్దీన్, బాగ్దాద్,భాజాన్, శమీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాసిల్దార్ వాజిద్, సత్యనారాయణ, సైదిబాబు, అలీ భాయ్, నజీర్, బాబా, రహీం ఖలీల్ తదితర ముస్లిం మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థల కొమ్ము కాస్తున్న నరేంద్ర మోడీ

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అవుత సైదులు



**తిరుమలగిరి (సాగర్) నవంబర్ 24 (జనంసాక్షి):** కార్మికుల కష్టాన్ని దోచి వారి పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలకు కొమ్ముకాస్తూ, ప్రధాని నరేంద్ర మోడీ వారి జేబులు నింపుతున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అవుత సైదులు విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సి ఐ టి యు రెండవ మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ,ఎందరో వీరులు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 39 కార్మిక చట్టాలను సైతం రద్దుచేసి , పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పాటుపడడం దారుణం అన్నారు . యావత్ కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీ చేయడమే నరేంద్ర మోడీ లక్ష్యం అని ,బిజెపి ప్రభుత్వం అంతమొందే వరకు కార్మిక వర్గం ఐక్యతతో ఉద్యమించాలని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పని చేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 26వేల రూపాయలుగా నిర్ణయించాలని, కార్మికులందరికీ పిఎఫ్ ,ఈఎస్ఐ ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం నూతన తిరుమల గిరి సిఐటియు మండల కన్వీనర్ గా షేక్ చాంద్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు షేక్ బషీర్, అనుముల మండల కన్వీనర్ రేవల్లి వెంక టేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జటావత్ రవి, గీతకార్మిక సంఘం జిల్లా నాయకుడు వేములకొండ పుల్లయ్య , ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగదీష్, నాయకులు అలివేలు ,తావూరియా, సర్దార్, లక్ష్మణ్, శోభతదితరులు పాల్గొన్నారు.

### 46 డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

- ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్

**ఖమ్మం, నవంబర్ 23 (జనంసాక్షి):** ఖమ్మం 46 డివిజన్ జూబ్లీ పురలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో శరత్ మాక్సిజన్ కంటే ఆసుపత్రి, శ్రీ సాయిరాం హాస్పిటల్స్, మరియు శ్రీ సాయి కేర్ డెంటల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆహార అలవాట్లను సమీక్షించుకోవాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి అని వారు కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లను అభినందించారు. దీనికి సహకరించిన హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది ప్రజలు వైద్య సదుపాయం పొందారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని సదుద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, గతంలో కూడా చాలాసార్లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని వారు తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా హాస్పిటల్స్ నందు చేపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా హాస్పిటల్స్ సిబ్బంది, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు నాలం సతీష్, సింగం అంజయ్య, తొగరు భాస్కర్, భోజడ్ల సత్యనారాయణ, దయ్యాల నాగేశ్వరరావు బాల్దే నాగేశ్వరరావు, కాటం కొమరయ్య, జెట్ట కృష్ణయ్య, కాటం యాదయ్య, ఎమ్మే రామకృష్ణ, గోనెల రవిశంకర్ కన్నం రమేష్, అల్లె సాయికిరణ్, సుదగాని మల్లికార్జున్, గర్శకోటి నారాయణ, ఊటుకూరి ఆంజనేయులు, వేముల విజయ్, కర్రె వినోద్, కాసం శ్రీకాంత్, ఎరుకన బోయిన వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ మియా, కేసోజు వీరాచారి వెలిశాల వెంకటేశ్వర్లు, షేక్ నజీర్, షరీఫ్, మోటె జగదీష్, బచ్చుసాయి, బండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సత్యసాయి శత జయంతి వేడుకలు..

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 23 (జనంసాక్షి):** ఆదివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు భగవాన్ పుట్టపర్తి సాయిబాబా గారి 100వ పుట్టిన రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐలు సుధాకర్, లాల్ బాబు,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ప్రేమ,సేవామార్గాన్ని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా గారి శత జయంతి వేడుకలలో పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని అన్నారు. సాయిబాబా ఆధ్యాత్మిక,సామాజిక సేవలకు గుర్తుగా ఈ శత జయంతిని శత వర్ష జన్మోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సాయిబాబా స్థాపించిన విద్యా సంస్థలు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు,తాగునీటి పథకాలు మానవాళికి మార్గదర్శకాలుగా నిలిచాయని వక్తలు తెలిపారు.బాబా బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ,అహింస అనే పంచ మానవ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**చంద్రుగొండ, నవంబర్ 24 (జనంసాక్షి ):** ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మండలంలో ఆయా పంచాయతీలలో డ్వాక్రా సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సోమవారం చంద్రుగొండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో చంద్రుగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్ తోపాటు ముఖ్య నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, బుంగ శ్రీను, చాపల మడుగు లక్ష్మణ్, రామారావు, నరసింహారావు, ఇస్లావత్ రుక్మిణి, కృష్ణవేణి, శంకర్, శెట్టిపల్లి కృష్ణయ్య, సయ్యద్ అన్వర్, పుల్లయ్య, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.






## జలశక్తి జల్ అభియాన్‌లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న సెక్రటరీ

**పినపాక, నవంబర్ 24 (జనంసాక్షి):** జల శక్తి జల్ అభియాన్ లో పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీకి గౌరవం దక్కింది.జల శక్తి జల్ అభియాన్ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన కనబరచినందుకు జానంపేట గ్రామపంచాయతీ సెక్రటరీ షేక్ కాజా హుస్సేన్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ హుస్సేన్‌కు జానంపేట గ్రామపంచాయతీ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెక్రెటరీ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ సెక్రటరీగా తన విధి నిర్వహణలో ఎంపీఓ వెంకటేశ్వరరావు అందించిన సలహాలు, సూచనలు ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. గిరిజన గ్రామాల్లో సైతం తాగునీరు అందించడానికి ఎంపీవో, తన సహచర సెక్రటరీలు పడిన కృషిని మర్చిపోలేనన్నారు .జల శక్తి అభియాన్ అనేది భారతదేశంలో నీటి సంరక్షణ , నిర్వహణను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక మిషన్-మోడ్ ప్రచారం అని తెలిపారు. నీటి కొరత ఉన్న జిల్లాల్లో నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, సాంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ, నీటి పునర్వినియోగం, వాటర్‌షెడ్ అభివృద్ధి వంటి ఐదు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారిస్తుందని తెలిపారు. 2019లో ప్రారంభమైన ఈ ప్రచారంలో పౌరుల భాగస్వామ్యం కీలకంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిని కలిసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం

**పినపాక, నవంబర్ 24(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన దేవీ ప్రసన్న ను సోమవారం పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం కొత్తగూడెం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులు కావడం పట్ల శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి కాంగ్రెస్ పార్టీ సముచితస్థానం కల్పించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని జిల్లాలో తిరుగులేని శక్తిగా మారుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.



## రామారావును హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**ఖమ్మం, (జనంసాక్షి):** సిపిఎం మాజీ రాష్ట్ర నాయకులు సామినేని రామారావుని హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామంలో గత నెల అక్టోబర్ 31న అత్యంత కిరాతకంగా హత్యగావించబడిన సిపిఎం మాజీ రాష్ట్ర నాయకులు సామినేని రామారావు గారిని హత్య చేసి ఈరోజుకి 26 రోజులు అవుతుంది ఆయన ఇంత వరకు పోలీసులు హత్య చేసిన వారిని అరెస్టు చేయలేదన్నారు. కనీసం వారి సతీమణి ఆరోపణ చేసిన వారిని వారిపై అనుమానం ఉన్న వారిని పేర్లు చెప్పగా పిటిషన్ ఇవ్వగా కనీసం వారిని స్టేషన్కు పిలిపించి విచారణ చేయకపోగా తిరిగి పైగా సిపిఎం వారిని విచారణ చేయడం ఎంత డొల్లతనంగా అవుపడుతుందన్నారు. దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. వెంటనే రామారావుని హత్య చేసిన వారిని అరెస్టు చేయాలని లేని పక్షంలో ఇది రాష్ట్ర ఉద్యమంగా మారుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,31వ డివిజన్ కార్పొరేటర్ సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా గోపి, పత్తిపాక నాగ సులోచన, షేక్ సైదులు, మద్ది సత్యం, షేక్ హిమామ్, ఎర్ర మల్లికార్జున్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు, షేక్ ఖాసిం, పోతురాజు జార్జి, నాయిని నరసింహారావు, ఎర్ర నగేష్, షేక్ మస్తాన్, గబ్బేటి పుల్లయ్య, షేక్ అమీనా, కొట్టే అలివేలు, తదితరులు పాల్గొన్నారు.



# దళిత యువకుడు రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

○దళితుల పట్ల పోలీస్ అధికారుల చిన్న చూపు తగదు

○రాజేష్ కుటుంబానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

○కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్



**కోదాడ( జనంసాక్షి):**
కోదాడ,చిలుకూరు పోలీసుల నిర్లక్ష్య ధోరణి వలన మృతి చెందిన గాంధీనగర్ కు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి పై సమగ్ర విచారణ జరపాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాంధీ నగర్ లో కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి మృతికి సంబంధించిన వివరాలు తెలుసుకొని, చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలు జరిగాయనే పేరుతో రాజేష్ పై కేసు నమోదు చేయకుండా విచారణ పేరుతో కోదాడ పోలీసులు ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. రిమాండ్ చేయకముందే అనారోగ్యంతో బాధ పడుతున్న రాజేష్ కు సకాలంలోమెరుగైన వైద్యంఅందించక పోవడంతో మృతి చెందారని, రాజేష్ మృతికి పోలీసులే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. రాజేష్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, రాత్రిపూట ఇంటికి పంపకుండా స్టేషన్ లోనే ఉంచి నాలుగు రోజులు ఎలా విచారణ చేశారని ప్రశ్నించారు. విచారణ సమయంలో రాజేష్ ని కలవడానికి తల్లి వెళ్లిన సందర్భంలో కనీసం మాట్లాడకుండా చేశారని తెలిపారు. రాజేష్ పై మోపబడ్డ కేసుకు సంబంధించిన డబ్బులు పోలీసులు రికవరీ చేసి కూడా అతని తీవ్ర ఇబ్బందులు గురిచేసారని దాని మూలంగానే రాజేష్ ఆరోగ్యం దెబ్బతిని చనిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. పోలీస్ కేసు మోపబడి పోలీసుల విచారణను ఎదుర్కొన్న రాజేష్ జైల్లో నుండి హాస్పిటల్ కి వెళ్లి మృతి చెందితే కనీసం ప్రభుత్వ అధికారులు ఆ కుటుంబాన్ని పరామర్శించక పోవడం దుర్మార్గమన్నారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రభుత్వం నుండి రావలసిన సహకారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రాజేష్ మరణానికి కోదాడ చిలుకూరు పోలీసులే కారణమంటూ దళిత సంఘాలు ఆందోళన చేసిన ఫలితంగా ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజేష్ మృతిలో అడుగడుగున పోలీసుల యొక్క వైఫల్యం కొట్టొచ్చినట్టుగా కనబడుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని హాస్పిటల్లో చెకప్ చేయించకుండా రిమాండ్ చేయడం జైలుకు తీసుకెళ్లాక ఆరోగ్యం బాగాలేదని పేరుతో హుజూర్నగర్,సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్లో మరియు హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స అందించడం వంటి పరిణామాలు చూస్తే పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. దళితుల పట్ల ప్రభుత్వ అధికారులకు,పోలీసులకు చిన్న చూపు తగదని అన్నారు. ఇప్పటికైనా రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్,డి.దుర్గారావు సిఐటియు పట్టణ కన్వీనర్ మిట్టగడుపుల ముత్యాలు, దాసరి శ్రీనివాస్ కెవిపిఎస్ జిల్లా నాయకులు జంగపల్లి శ్రీను రాజేష్ కుటుంబ సభ్యులు కర్ల రాజా,రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్డీవో కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు



**హుజూర్ నగర్, నవంబర్ 24 (జనంసాక్షి):**
పాలకవీడు మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీకి కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ నేడు హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన హుజూర్ నగర్ బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతూ మండలాన్ని యూనిట్ గా తీసుకొని బీసీలకు 22% రిజర్వేషన్ కల్పించాల్సి ఉండగా 50% రిజర్వేషన్ మించకూడదు అన్న సాకుతో అన్ని గ్రామాలలో ఎస్సీలకు , ఎస్ టి లకు రిజర్వేషన్లు 50% వరకు నింపి, మిగతా 50 శాతాన్ని జనరల్ చేయటం వల్ల బీసీలకు తీరని అన్యాయం జరిగిందని దీని వల్ల బీసీలు మరో 10 సంవత్సరాలు ఆ మండలంలో సర్పంచ్ అయ్యే అవకాశం లేకుండా పోయిందన్నారు. పాలకవీడు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు, అన్ని బీసీ సంఘాల నేతలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీలందరూ పాలకువీడు మండల బీసీలకు అండగా ఉండి మనమంతా ఒక్కటే అనే విధంగా పోరాటం కొనసాగించాలని అవసరమైతే హైకోర్టుకు వెళ్లి రిట్ వేసేందుకు కూడా వెనుకాడ బోమని మొత్తం ఎన్నికల ప్రక్రియ ఆపేందుకు ప్రయత్నిస్తామని ఆయన హెచ్చరించారు. ఒకపక్క బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమకారులు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తుంటే పాలకవీడు మండలంలో ఒక్క బీసీకి కూడా సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించకపోవడం ఆర్డిఓ చేసిన కుట్రగా భావిస్తున్నామని ఇందుకు జిల్లా కలెక్టర్ కూడా నైతిక బాధ్యత వహించాలని ఆయన అన్నారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, రావుల సత్యం, రామిశెట్టి కోటయ్య, శీలం రాంబాబు ఉన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీతను సన్మానించిన ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్



**మిర్యాలగూడ, నవంబర్ 24,(జనంసాక్షి)**
మిర్యాలగూడ వాసి, ఫోటో జర్నలిస్ట్ కు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అరుదైన గౌరవమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు అన్నారు. సోమవారంమిర్యాలగూడ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ స్థాయి ఉత్తమ జర్నలిస్టు అవార్డు పొందిన పుట్ల నాగేశ్వర్ రావును శాలువా, పూలదండ, మెమోంటోలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఎంతోకాలంగా జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు అభించినట్లు అయింద న్నారు. అవార్డురావడంతో నాగేశ్వర్ రావుకు మరింత భాధ్యత పెరిందని, భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి ఇంకనూ అవార్డులు పొందాలనికోరారు.
కార్యక్రమంలో బిసి జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, మండల విద్యాధి ,కారులు బాలాజీ నాయక్, వెంకన్న నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బిసి సంఘం నాయకులు సిరిసాల శ్రీనివాస్, మొకుదెబ్బ సూర్యాపేట జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు రవీందర్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.



## జానపద బృంద గానంలో మొదటి బహుమతి సాధించిన ఎం కే ఆర్ విద్యార్థులు

**దేవరకొండ, నవంబర్ 24(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థులు ఈనెల 22వ తేదీన నల్గొండలోని ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోటీలలో జానపద బృంద గానంలో మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మా విద్యార్థులకు మొదటి బహుమతి రావడం చాలా సంతోషంగా ఉందని, వీళ్ళని ప్రోత్సహించిన తెలుగు శాఖ అధ్యక్షులు %డ% వైస్ ప్రిన్సిపాల్ జి .కోటయ్య అలాగే తెలుగు అధ్యాపకులు ఎ.శ్రీను విద్యార్థులకు పాడటంలో శిక్షణ ఇచ్చి పోటీలకు స్వయంగా దగ్గరుండి తీసుకెళ్లి మొదటి బహుమతి సాధించి తీసుకొచ్చినందుకు వీళ్ళ బృందానికి నా హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతి సాధించాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, సి ఓ ఈ జి.లింగారెడ్డి, డా.ఎం.ప్రభాకర్, డా. కె.రేణుక, ఎ.శ్రీను,ఆర్.శివ,వి. యాదయ్య , మధు తదితర కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా పర్యవేక్షణ బృందం



**తుంగతుర్తి నవంబర్ 24 (జనంసాక్షి)**
మండల పరిధిలోని వెలుగు పెల్లి ప్రాథమిక పాఠశాలను సోమవారం జిల్లా ఉపాధ్యాయ పర్యవేక్షణ బృందం తనిఖీ చేశారు, ఈ మేరకు వారు ఉదయమే పాఠశాల ప్రార్థన సమయానికి హాజరయ్యారు, అనంతరం పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు , అన్ని తరగతుల మూల్యాంకన పరీక్ష పేపర్లను , విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్, గణితం నోటు పుస్తకాలను వర్క్ బుక్స్ ను పరిశీలించి విద్యార్థులకు తెలుగు ,ఇంగ్లీష్ కు సంబంధించిన పదాలు డిక్టేషన్ పెట్టారు గణితముకు సంబంధించిన కొన్ని ప్రాబ్లమ్స్ విద్యార్థులచే చేయించారు . ఇయర్ ప్లాన్ , డైరీ, అలైన్మెంట్ మరియు లెసన్ ప్లాన్ ను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియలను పరిశీలించారు,చివరగా మధ్యాహ్న భోజన వంటగదిని ఈరోజు మధ్యాహ్నం భోజనం మెను ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ పర్యవేక్షణ బృందం సభ్యులు నోడల్ అధికారి కే రమేష్, అశోక్ రెడ్డి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే నాణ్యమైన విద్య



జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ కౌన్సిలర్ తహేర్ పాషా,వల్దాస్ జానీ, చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, రాచకొండ కృష్ణ, రామ్మూర్తి గౌడ్, డిఐఈఓ భానునాయక్, అధ్యాపకులు వాసు, ప్రసాద్, బషీరున్నిషా, సైదులు, గురువయ్య,నవీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న సూర్యాపేటలో జరిగే దీక్షా దివస్ ను జయప్రదం చేయండి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, తాటికొండ సీతయ్య



తుంగతుర్తి నవంబర్ 24 (జనంసాక్షి) ఈనెల 29న సూర్యాపేటలో జరిగే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని దీక్ష దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం చివరి ప్రయత్నం గా తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపకుడు కే చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారధి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష నవంబర్ 29న దీక్ష దివాస్ ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు, 2009నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అంటు ప్రాణ త్యాగానికి తెగించి దీక్ష చేపట్టి రాష్ట్రాన్ని సాధించిన రోజు అని అన్నారు,కావున తుంగతుర్తి మండలంలోని ప్రతిగ్రామం నుండి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తమ వాహనాలపై స్వచ్ఛందంగా తరలి రావాలని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సర్పంచులను గెలిపించాలని కోరారు,బీసీ వర్గాలకు 42%రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మోసం చేసి పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పాలన్నారు, ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లువయవద్దని. టిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్. దొంగరి శ్రీనివాస్. తునికి సాయిలు మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య. పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. యూత్ నాయకులు గోపగాని వెంకన్న. అంజయ్య. పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

## కరపత్రాల ఆవిష్కరణలో డబ్బికార్ మల్లేష్



మిర్యాలగూడ, నవంబర్ 24,(జనంసాక్షి) ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక పిఎన్ఎం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 6, 7 తేదీలలో మాడుగులపల్లిలో ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజానాట్యమండలి ఎంతో కృషి చేస్తుంద న్నారు. గ్రామీణ జానపద కళలను తట్టి లేపేందుకు కళాకారులలోని చైతన్యాన్ని పెంపొందిం చేందుకు పిఎన్ఎమ్ చేస్తున్న కృషి అభినందనీయంఅన్నారు. ఈ మహాసభలకు కళాకారులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, పల్ల ప్రసాదు, కుమ్మరి సైదులు, బసవ రాజు వెంకన్న,ఐద వెంకటయ్య,మంద మోసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కోదాడ( జనంసాక్షి): ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటినారు. అనంతరం మాట్లాడుతూ పచ్చదనం,పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని , న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాడానికి అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. నూతన కోర్టు నిర్మాణం కోసం పెండింగులో ఉన్న బిల్లులు విడుదల చేయించినట్లు చెప్పారు. నిర్మాణ పనులు త్వరితగతంగా పూర్తి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ వయస్సు, స్టాండింగ్ లలో పరిమితి వెత్తివేయాలని బార్ కౌన్సిల్ కు తీర్మానం పంపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య, సీనియర్ న్యాయవాదులు దేవబత్తిని నాగార్జున రావు,రంజాన్ పాషా,సిలివేరు వెంకటేశ్వర్లు,కె.ఎల్.ఎన్. ప్రసాద్, సాధు శరత్ బాబు, వి.రంగారావు, టి.హనుమంత రావు, నాళం రాజన్న, రహీం, హేమలత,కోదూరు వెంకటేశ్వరరావు, నవీన్,తాటి మురళి, బండారు రమేష్ బాబు,దొడ్డ శ్రీధర్,బండి వీరభద్రం,ఏ.మల్లికార్జున్, బి.దుర్గ,నాగుల్ మీరా, పాషా సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు భద్రత కల్పించడం లో ప్రభుత్వం విఫలం

## యూ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి




మిర్యాలగూడ, నవంబర్ 24,( జనంసాక్షి) మహిళలకు విద్యార్థినిలకు భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి అన్నారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక యుటిఎఫ్ భవనంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న ఆధ్వర్యంలో మహిళా సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విద్యార్థినీలు, మహిళలపై హత్యలు అఘాయిత్యాలు, లైంగిక వేధింపులు రోజురోజుకు విపరీతంగాపెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు చేసినా హింస ఆగటం లేదన్నారు. సమాజంలో విద్యార్థుల పాత్ర చాలా గొప్పదన్నారు. ఆడవారు వంటింటి కుందేలు కాదని సమాజంలో సగభాగంగా అన్ని రంగాల్లోనూ మగవారితో సమానంగా రాణిస్తున్నారన్నారు. అయినప్పటికీ నేటికీ సమాజం ఆడవారిని బానిసల్లాగా చూడటం దుర్మార్గమన్నారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానాలకు ఎదిగవచ్చని అన్నారు. అప్పుడే సమాజంలో విద్యార్థులపై మహిళలపై దాడులు దౌర్జన్యాలు తగ్గుతాయని అన్నారు. ముఖ్యంగా పోలీసు వారు షీటీమ్ లను అన్నీ జూనియర్ కళాశాలలో,పాఠశాలలో అవగాహన సదస్సు లాంటివి పెట్టి విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలని కోరారు. ఈసమావేశంలో ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, తాప్రా సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్ చంద్ర, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, మూడవత్ జగన్ నాయక్ ధీరవత్ వీరన్న నాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ,వెంకటేష్, సుభాని,మమత,కీర్తన,ప్రసన్న, కావ్య, అంజలి, హసీనా పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో తీరనున్న ట్రాఫిక్ సమస్య

## ఔటర్ రింగ్ రోడ్డు పనులను పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్ నగర్, నవంబర్ 24 (జనంసాక్షి): రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో హుజూర్ నగర్ లో ఔటర్ రింగ్ రోడ్డు పనులు పూర్తి కావస్తున్నందున పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరనున్నదని టిపిసిసి రాష్ట్ర మాజీ జాయింట్‌సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకురాలు చావా కిరణ్మయి లు అన్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో వాహనాల రద్దీ, ట్రాఫిక్ సమస్య దృష్టిలో ఉంచుకొని అప్పటి గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ, కృషితో 2013లో అప్పుడు రూ. 25 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కు బడ్జెట్ మంజూరు చేశారు. అప్పట్లోనే 60 శాతం రోడ్డు పూర్తి కాగా, 2014 అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పనులు జరగకుండా నిర్లక్ష్యం చేశారు. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రింగ్ రోడ్డు పనులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించి మెరుగైన రవాణా సౌకర్యం ప్రజలకు కల్పించాలనే ఉద్దేశంతో మరల రూ. 5 కోట్లు నిధులు వెంటనే మంజూరు చేసి రింగ్ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఉత్తమ్ ఆదేశాల మేరకు రింగ్ రోడ్డు పనులు 95 శాతం పూర్తి అయ్యాయని, కేవలం జంక్షన్ రోడ్డు పనులు మిగిలి ఉన్నాయని, అవి కూడా త్వరలోనే పనులు జరుగుతున్నాయన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న వివిధ ఫ్యాక్టరీల భారీ వాహనాలు, కోదాడ, మిర్యాలగూడ నుంచి వచ్చే వాహనాలు ఈ ఔటర్ రింగు రోడ్డు ద్వారానే వెళ్తాయని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, దశాబ్దాల కోరిక త్వరలోనే నెరవేరబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా కిరణ్మయి, జక్కుల మల్లయ్య, ఎంఏ అబ్దుల్ మజీద్, జక్కుల శంబయ్య,గంజి శివ, బొడ్డ గోవిందరావు, ఎస్.కె మన్సూర్ అలీ, పోతుల జ్ఞానయ్య, చావా సహదేవరావు, కోల మట్టయ్య, ముషం సత్యనారాయణ, బెల్లంకొండ వెంకట్ నారాయణ, పి.రామ్మూర్తి, రాయల వెంకటేశ్వర్లు, జాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
తెలంగాణ అమరవీరుల స్మృతి వనాన్ని 100 ఎకరాల్లో ఏర్పాటు చేసి, మలిదశ తెలంగాణ ఉద్యమ రాష్ట్ర సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఏర్పు తిరుపతి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రపుల్ రాంరెడ్డి అన్నారు.సోమవారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ రౌండ్ టేబుల్ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వచ్చే ఏడాది జనవరి 4న సూర్యాపేటలో తెలంగాణ ఉద్యమకారుల భారీ బహిరంగ సభ జరిగేలా తీర్మానం చేసినట్లు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులను జారీ చేయడంతో పాటు 250 గజాల స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు మంజూరు చేయాలని అన్నారు.అన్ని ప్రభుత్వ పథకాలలో, విద్యా, వైద్య రంగాల్లో రెండు శాతం రిజర్వేషన్ కల్పించి జిల్లాలో స్మారక భవనం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సాధనలో గొంతెత్తి పాడిన కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఉద్యమకారులకు నెలకు రూ.30 వేలు గౌరవ వేతనం ఇచ్చి, తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరులైన ఆదుకొని కుటుంబాలను 10 లక్షల నగదుతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టియుజెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లెపు చంద్రన్నప్రసాద్, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి, టియుఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కపాక కృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్, డిటిఎఫ్ జిల్లా నాయకులు ఉమర్, టిఆర్పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, కార్యదర్శి మీర్ అక్బర్, బిసి జేఏసీ జిల్లా అధ్యక్షుడు భద్రబోయిన సైదులు, తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేముల యాదగిరి, జై భారత్ రాష్ట్ర అధ్యక్షుడు గుండా వెంకన్న, రైతాంగ సమితి అధ్యక్షుడు నల్లెడ మాధవరెడ్డి, సిపిఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ, ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్, టియు జెఏసి పట్టణ అధ్యక్షుడు కట్ట రాజన్న, ఎస్ కె.యూసుఫ్, ఎస్ కె.సయ్యద్, ఆవుల అంజయ్య,మంద కమలాకర్, ఉమా, లక్ష్మీకాంతమ్మ, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.





## బీరవెల్లి కృష్ణారెడ్డికి నివాళులు అర్పించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని శ్రీసీతారామ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మామ బీరవెల్లి కృష్ణారెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో మాజీ తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ సీనియర్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, బీరవోలు సోమిరెడ్డి, శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ పోతుగంటి వెంకటేశ్వర్లు,వాసవి క్లబ్ మాజీ గవర్నర్ రాచర్ల కమలాకర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ

### సీపీఐ వందేళ్ల వేడుక బహిరంగ సభను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
అనేక హామీలతో కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు.ఖమ్మంలో జరిగే సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుక బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలో నిర్వహించిన ప్రచారజాతలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే గ్రామాల్లో నూతన పరిశ్రమలు స్థాపించాలని, ఆ పరిశ్రమల్లో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల న్నారు. సోలార్ విద్యుత్ ద్వారా గౌడౌన్స్ ఏర్పాటు చేసి మిర్చి, పత్తి పంటలను ఎక్కువ రోజులు కాపాడుకునే అవకాశం కల్పించాలన్నారు.నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడాన్ని కార్మికులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఇటీవల బిహార్ ఎన్నికల్లో వలసలు పోయిన వారిని బీహార్ ప్రజలు కాదనే ఓటరు జాబితా నుంచి తొలగించి వారికి నచ్చిన వారికి ఓట్లు ఇచ్చి గెలిచిందన్నారు. 8 గంటల పని విధానం కాకుండా 10, 12 గంటల పని విధానం తీసుకురావడం, సమ్మె హక్కు లేకుండా చేశారన్నారు.పీఎం మోదీ అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100 సంవత్సరాల వేడుక బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్,సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాల ధనంజయ నాయుడు, కొప్పో సూర్యనారాయణ, ఉస్తేల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఖమ్మంపాటి రాము, చిలక రాజు శ్రీను, అనంతుల మల్లేశ్వరి, దేవర మల్లేశ్వరి, ఉప్పునూతల కోటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశగాని హేమలత, దీకొండ శ్రీనివాస్, రేగటి లింగయ్య, పెంద్ర కృష్ణ, ఏడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, కప్పల రాము, వాడపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో మోడల్ విద్యార్థుల ప్రతిభ

**కారేపల్లి, నవంబర్ 24 (జనంసాక్షి) :**
కారేపల్లి పీఎం శ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ చూపి పథకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఇలియాట్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈనెల 21 నుండి 23వ తేది వరకు వరంగల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరిగినట్లు తెలిపారు. ఈ పోటీలలో ఎం. భరత్‌బంగారు పతకం, ఎస్.సాత్విక్, కే.నిక్షిత లు రజత పతకంలు, బీ.ఇందు, నూతన్‌కుమార్ లు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, పీడీ ముసా మోహినుద్దీన్ లు అభినందించారు.

# మాత్రలు మింగి యువతి మృతి

**కారేపల్లి, నవంబర్ 24 (జనంసాక్షి) :**
తలనొప్పి కోసం వాడుతున్న మాత్రలు అధికంగా మింగి అవి వికటించి యువతి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం జైత్రాంతండాలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. జైత్రాంతండాకు చెందిన ఇస్లావత్ జ్యోతిక(20) కొంతకాలంగా తలనొప్పి తో బాధపడుతుంది. మూడు రోజుల క్రితం తలనొప్పి అధికంగా రావటంతో దానికి వాడుతున్న మాత్రాలను అధికంగా వేసుకుంది. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు అమెను ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలి పెద్దనాన్న దాస్ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బైరు గోపి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

# గెలుపు ఓటముల కంటే క్రీడాస్ఫూర్తి ముఖ్యం



**చౌటుప్పల్ నవంబర్ 24(జనంసాక్షి)**
గెలుపు ఓటములతో సంబంధం లేకుండా విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని మండల విద్యాశాఖ అధికారి ఎలికట్టే గురువరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని పంతంగి జెడ్పీ ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహిస్తున్న 69వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు సోమవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టి, భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. మైదానంలో పోటాపోటీగా తలపడాలని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే తత్వం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి కందడి దశరథ రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, రంగారెడ్డి జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి తోట జయప్రకాష్, క్రీడా పోటీల నిర్వాహకులు పొన్నగాని కృష్ణమూర్తి, సురేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా ఉత్సాహంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ







**వేములపల్లి,మాడ్గులపల్లి, నవంబర్ 24 (జనంసాక్షి):** తెలంగాణరాష్ట్రంలో కోటిమంది మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా చేపట్టినచీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం వేములపల్లి మాడ్గులపల్లి మండలాల లోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఉత్సాహభరిత వాతావరణం లో సమభావన సంఘాలలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం అందజేసిన చీరలను పంపిణీ చేశారు. వేములపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆమనగల్లు తదితర గ్రామాలతో పాటు మాడ్గులపల్లి మండలం లోని ఆగామోత్కూర్, కన్నెకల్, తోపుచర్ల, ఇసుక బావిగూడెం, సిత్యతండ తదితం గ్రామాలలో పొదుపు సంఘాల లోని మహిళలకు ఇందిరామహిళ శక్తి పథకం చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ మహిళల ఆత్మ గౌరాన్ని పెంపొందించేలా రాష్ట్ర ప్రభుత్వం పొదుపు సంఘాల లోని మహిళలకు అందిస్తున్న చీరలను అర్హులైన ప్రతిఒక్కరికి అందించి ఇందిరా మహిళా శక్తిపథకం. చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాయకులు, గ్రామమహిళా సమైఖ్య అధ్యక్షులు కార్యదర్శి, కోశాధికారితో పాటు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడికి న్యాయం చేయాలి

## బిఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగా రెడ్డి



**మిర్యాలగూడ, నవంబర్ 24,(జనంసాక్షి)** ప్రమాదవశాత్తు విద్యుత్ షాకు కు గురై తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు గణేష్ కు న్యాయం చేయాలని భారతీయ మజ్దూర్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగపు జంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఆరాధ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుడు గణేష్ ను పరామర్శించి మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడు గణేష్ కొంతకాలంగా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మితమవుతున్న యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ పనులను నిర్వహిస్తున్న ఓ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేస్తున్నారని కాగా శనివారం నాడు ప్రమాదవశాత్తు విద్యుత్ ప్యానెల్ బోర్డు నుండి తీవ్ర విద్యుత్ ఘాతంతో తీవ్రంగా గాయపడ్డాడని, అతడిని హుటాహుటిన మిర్యాలగూడలోని ఆరాధ్య హాస్పటల్కి తరలించిన సదరు కంపెనీ సిబ్బంది, ఇప్పటివరకు తిరిగి చూడలేదన్నారు. ఈ విషయంపై సదరు కాంట్రాక్టర్ తో తాము మాట్లాడగా సరైన స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా లేబర్ కమిషన్ అధికారులు స్పందించి చర్యలు తీసుకొని, కార్మికునికి తగిన న్యాయం చేయాలని, లేనిపక్షంలో తాము బాధితుడు తరపున పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి,డివిజన్ కార్యదర్శి దేవరశెట్టి అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత కృషి చేయాలి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నాషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా హెూలీ క్రాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన సదస్సును జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ ఇంచార్జి మిడతపల్లి గణపతి హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు.దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన యువత ఆల్కహాల్, మాదకద్రవ్యాల వలలో పడటం అత్యంత ఆందోళనకరమని అన్నారు గంజాయి, డ్రగ్స్, మద్యపానంతో యువత జీవితం చెడిపోకుండా ప్రతి ఒక్కరూ ఉద్యమంలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సినిమాలు, సోషల్ మీడియా వంటి ప్రభావాలతో యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులవడం విచారకరమని పేర్కొన్నారు. ఒత్తిడి నివారణకు యోగా, ధ్యానం, క్రీడలు వంటి ఉత్తమ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను ప్రోత్సహించడం అవసరమని సూచించారు. మత్తు పదార్థాల బారినపడిన వారికి భరోసాగా ఐలాపురంలో ఏర్పాటు చేసిన డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా నిపుణుల పర్యవేక్షణలో ఉచిత వైద్యం, కౌన్సిలింగ్ అందిస్తామని వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్య ముక్త సమాజం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ కో-ఆర్డినేటర్లు నల్లగట్టు ఉపేందర్, కంది కావేరి, హెూలీ క్రాస్ ప్రతినిధులు ఎరకలి జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ , ఇంచార్జ్ సునీత ,శ్రీనివాస్ రెడ్డి, మంజుల, పుష్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తేనెపల్లిలో గ్రామంలో ఘనంగా మహా పడిపూజ మహెూత్సవం



**గుర్రంపోడు, నవంబర్ 24, (జనంసాక్షి) :** గుర్రంపోడు మండలం తేనెపల్లి గ్రామంలో సోమవారం నాడు జరిగిన మహా పడిపూజ మహెూత్సవం భక్తి పారవశ్యాన్ని పంచింది. గ్రామంలోని వడ్డెర గూడెంలో కొలువైన ఆశీస్సులు పొందేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వడ్డెర గూడెం వాసులు నర్రా స్వామి - ధనలక్ష్మి దంపతుల గృహం ఈ పవిత్ర కార్యానికి వేదికైంది. వేకువజాము నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ గురు స్వాములు వెలుగు యాదయ్య, మోపురి గోవర్ధనా చారి పర్యవేక్షణలో, గురు స్వాముల ఆధ్వర్యంలో పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి.పడిపూజ మహెూత్సవంలో భాగంగా జరిగిన అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక హారతులు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. భక్తుల నినాదాలు, భజన కీర్తనలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ అపురూప ఘట్టాన్ని తిలకించిన భక్తులు తన్మయత్వం చెందారు.గ్రామ పెద్దలు, యువకులు ఈ కార్యక్రమ ఏర్పాట్లలో చురుగ్గా పాలుపంచుకున్నారు. భక్తులందరికీ అన్నదానం, తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది. పడిపూజ మహెూత్సవం విజయవంతం కావడంలో నర్రా స్వామి కుటుంబ సభ్యుల కృషిని గ్రామస్తులు కొనియాడారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ కె.సీతారామారావు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో చాలా రోజులుగా ప్రజావాణి పిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.వాటిని పరిష్కరించుటకు సమయం కేటాయించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు.వారం రోజుల్లో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి ఫిర్యాదు స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.భూ సమస్యలకు సంబందించి 25 దరఖాస్తులు, ఎంపిడిఓలకు 11, డిడబ్ల్యూఓకు 4, ఆర్డీఓలకు 3, మిగిలిన 23 దరఖాస్తులు వివిధ శాఖలకు చెందినవని, మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని తెలిపారు.

**కార్మికుల భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ..**

భవన, ఇతర నిర్మాణ రంగాలకు చెందిన కార్మికులు సంక్షేమం కొరకు ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకాన్ని జిల్లాలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.భవన నిర్మాణ కార్మికులు చాలా ఎత్తు లో పని చేస్తారని అన్నారు.ప్రమాదవశాత్తు అనుకొని సంఘటన జరిగి మరణిస్తే 10 లక్షలు, శాశ్వత అంగ వైకల్యంకు 6 లక్షలు, పాక్షిక అంగవైకల్యంకు 4 లక్షలు, సహజ మరణానికి 2 లక్షల రూపాయలు ప్రభుత్వం కార్మిక భీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. అవ్యవస్థీకృత రంగానికి చెందిన కార్మికులు అందరు లేబర్ ఇన్సూరెన్స్ లో రిజిస్ట్రేషన్ చేసుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఇప్పటికే జిల్లాలో 135885 మంది కార్మిక బీమాలో రిజిస్ట్రి అయి ఉన్నారని తెలిపారుకార్మిక భీమా పెంపు పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాదవ్, డిఆర్డిఓ వివి.అప్పారావు,హౌజింగ్ పిడి సిధార్థ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిడబ్ల్యూఓ నరసింహారావు,వెల్ఫేర్ అధికారులు శంకర్, దయానంద రాణి, నరసింహారావు, శ్రీనివాస్ నాయక్,డిఈఓ ఆశోక్, డిఐఈఓ బాను నాయక్, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.